
# వివిదిష

బి.ఎల్.సత్యనారాయణ శాస్త్రి



ఆ రోజు ఇప్పటికీ ఎప్పటికీ జ్ఞాపకం ఉంటుంది.

ఫస్ట్ అవర్ ఇంగ్లీషు క్లాసు జరిగింది. ఇంగ్లీషు డ్రామా రక్షిత్ చెప్పేవారు. ఆయన క్లాసు వదిలి వెళ్ళగానే లేచి నిలబడ్డాను. రెండో గంట తెలుగు. తెలుగు క్లాసు మానెయ్యాలనుకున్నాను. మిత్రుడు రంగరాజు నా చేయి పట్టుకుని కూర్చోపెట్టాడు.

"హాజరు పలికి వెళ్ళిపో మాస్టారు ఏమీ అనరుగా" అన్నాడు రాజు.

"లేదు. నా నెంబరుకూడా పలికెయ్యి." అన్నాను.

"ఏం నిర్మల రాలేదనా వెళ్ళిపోతున్నావు"

"క్రికెట్ కామెంటరీ విందామని" అన్నాను

"నాకు తెలుసులే" రాజు నవ్వాడు.

నిర్మల మొదటి గంట ఇంగ్లీషు క్లాసుకు రాలేదు. నిజంగానే ఎలాగో ఉంది. ఆమె మూర్తి నా కనుల ముందు భాసించింది.

ఇంతలో మాస్టారు రానే వచ్చారు. ఆయన వెనకనే మా క్లాసు ఆడ పిల్లలందరూ వచ్చారు. నిర్మలా వచ్చింది. వస్తూనే నా వైపు చూసింది. ఆమెకు గుర్తు—నేను, రాజు క్లాసులో ఎక్కడ కూర్చుంటామో. అందరూ కూర్చున్న తరవాత మాస్టారు లేచి హాజరు తీసుకుంటూ ఎవరైనా వెళ్ళిపోదలిస్తే వెళ్ళిపోండి హాజరు వేస్తాను అన్నారు. మొదటి బెంచిలో కూర్చున్న వాళ్ళు వెంటనే "ఇవ్వాళ మీరు పాఠం కాకుండా ఏదైనా కథ చెప్పితే ఎవ్వరం వెళ్ళం" అన్నారు.

"ఆల్‌రైట్. ఏంకథ చెప్పమన్నారు?". మాస్టారు అడిగారు. వెనక నుంచి ఎవరో అన్నారు—శృంగారమైన కథ కావాలని. మాస్టారు నవ్వుతూ 'ఉట్టి శృంగారమా, పచ్చి శృంగారమా'? అన్నారు.

'పచ్చి శృంగారమే కావాలి' మరొక గొంతు.

"రైట్. పచ్చి శృంగారం కథ చెబుతాను. ముందర ఉండదన్న మానెయ్యండి" అని మాస్టారు అటెండెన్సు తీసుకున్నారు. క్లాసు విడిచి ఎవరూ వెళ్ళలేదు. క్లాసంతా నిశ్శబ్దంగా ఉంది. తెరిచిన పుస్తకం మూసేసి మాస్టారు కథ ప్రారంభించారు.

"ఒక యువకుడు ఉన్నాడు. ఆజానుబాహువు. అందగాడు."

"మన శర్మలా ఉంటాడాండి" రంగరాజు అన్నాడు. క్లాసు అంతా నా వైపు చూసింది. నిర్మల కూడా చూసింది.

"డోన్ట్ ఇంటరప్ట్ మి. నా అంతట నేను కథ చెప్పనీ" అన్నారు మాస్టారు.

మళ్ళీ క్లాసు నిశ్శబ్దమైంది.

"ఆ యువకుడు మంచి విద్యావంతుడు. లేమి ఎరుగని ఇంట్లో పుట్టాడు. అతనికి వివాహం చేశారు. ఆ రోజు ప్రస్యంధానం."

"అంటే ఏమిటండీ, మాస్టారూ" ఎవరిదో ప్రశ్న. క్లాసంతా ఘొల్లుమంది. ఆడపిల్లలు తలలు వంచుకుని నవ్వుకుంటున్నారు.

"ఈ మాత్రం దానికే మీరు ఇంత సిగ్గుపడి పోతే ముందు ఉన్న పచ్చి శృంగారం గురించి ఏం తెలుస్తుంది!" మాస్టారు నవ్వుతూ అన్నారు.

"లేదండి, మేము నిశ్శబ్దంగా ఉంటాం." హామీ ఇచ్చారు.

"దివ్యహార్మ్యం. నాలుగో అంతస్తు. విశాలమైన గదిలో ఆ రాత్రి శోభనం ఏర్పాట్లు చేశారు. సాదా ఏర్పాట్లు కావు. అద్భుతమైన ఏర్పాట్లు. హంసతూలికా తల్పం లాంటి పడక. సెంటు సువాసన.

అగరు ధూపం. రుచికరమైన భక్ష్య భోజ్యాలు. ఇక్కడేమిటి ఇంద్రలోకంలా ఉంది."


"మీరు ఎప్పుడైనా చూశారా సార్?" ఎవరిదో గొంతు వినిపించింది.

"ఏమిటి శోభనం గదా, ఇంద్రలోకమా. . . ఇంద్రలోకానికి ఇప్పుడప్పుడే వెళ్ళదలుచుకోలేదు." క్లాసంతా మళ్ళీ ఘొల్లు మంది.

"అప్పుడేం జరిగింది సార్" రంగరాజు అడిగాడు.

"కొంచెం ఆగండి. తినబోతూ గారెల రుచి అడగకూడదు. రతీదేవిలా ఉన్న అతని భార్యను ముస్తాబు చేసి శోభనం గదికి పంపించారు.

క్లాసులో ఎవరో 'ఆహ్' అన్నారు. మాస్టారు అటు వైపు చూసి "అందం మూర్తీభవించినట్లు ఉంది ఆమె. సిగ్గుతో, వినయంతో, సౌమనస్యంతో ఉన్న తన భార్యను ఆ యువకుడు చేరదీసుకుని, హంసతూలికాతల్పం దగ్గరకు తీసుకుని వచ్చాడు.




ఆమెను ఆ తల్పం మీద కూర్చోపెట్టాడు. ఆ భార్యా భర్తలకు ఒకరిమీద ఒకరికి గాఢానురక్తి ఉంది. ఆమె నవ వధువు. భర్తకు తనను అర్పించుకుంటుంది. అది సన్నివేశం. ఆ యువకుడు ఆమెను తన చేతులలోనికి తీసుకొన్నాడు." క్లాసంతా మళ్ళీ ఘొల్లుమంది. రెండు నిమిషాల సేపు చెంపీలు బద్దలయ్యాయి.

ఇలా ఉండగా ప్రిన్సిపల్ వచ్చారు. క్లాసంతా నిశ్శబ్దమైంది. అందరు నుంచున్నారు.

"వాట్ ఈజ్ ది మేటర్? దిస్ ఈజ్ ది క్లాస్ సో అన్‌కంట్రోలబుల్!" అన్నారు ప్రిన్సిపల్‌గారు.

"నో, నో. ది స్టూడెంట్స్ ఆర్ ఎంజాయింగ్ ఏన్ ఇంటరెస్టింగ్ పాయింట్. తెలుగు క్లాసెస్ విల్ బి లైక్ దిస్" అన్నారు మాస్టారు.

"దెన్ ప్లీజ్ సీ దట్ అదర్ క్లాసెస్ ఆర్ నాట్ డిస్టర్బ్డ్" అని చెప్పి ప్రిన్సిపల్‌గారు వెళ్ళిపోయారు.

ప్రిన్సిపల్‌గారు వెళ్ళిన తరవాత మాస్టారు మళ్ళీ కథ ప్రారంభించారు.

"మీ మూలంగా మంచి రసవత్తరమైన సన్నివేశంలో విఘాతం ఏర్పడింది. అల్ప సంతోషం వెధవలు మీరు" అన్నారు మాస్టారు.

'తిడితే తిట్టండి కాని, కథ మాత్రం ఆపు చెయ్యకండి' అని పిల్లలు బతిమాలారు.

"సరే. ఆ యువకుడు తన భార్యను బాహువులలో ఇముడ్చుకుని ఆమె ముఖారవిందాన్ని తన అర చేతుల లోనికి తీసుకుని ఆమె అధరాల్ని చుంబిద్దామని అనుకుంటూంటే ఆమె అతని చేతులలో చైతన్య రహితయై పడిపోయింది. ఆమె హృదయస్పందన పోయింది. ఆమె ప్రాణహీన అయింది."

క్లాసంతా అయ్యో పాపం. ఛ్. ఛ్ అంటూ శబ్దాలు బయలుదేరాయి. "ఏమిటి ఈ యాంటీ క్లైమాక్స్. చా కథ అంతా పాడు చేశారు మాస్టారూ!" ఎవరో అన్నారు.

"లేదు. అసలు శృంగారం ఇప్పుడే మొదలవుతుంది, వినండి. ఆ యువకుని చేతుల్లో, ఇంత వరకూ శివం అని దేని ననుకున్నాడో, అది శవమై పడి ఉంది. అది కట్టె. చైతన్యహీన. ఏది ఉంటే సర్వాభరణ భూషితమైన, పరమ సుకుమారమైన, అతిలోక సౌందర్యమైన శరీరం శరీరంగా గుర్తించబడుతుందో దాని కోసం గదా మనం శరీరాన్ని, ఇల్లు, ధనం, దారాపుత్రాదులను ప్రేమించడం. అది ఏమిటి అన్న ప్రశ్న ఉద్భవించింది, ఆ సంస్కారి అయిన యువకుని చేతో సాగరంలో, ఆదే వివిదిష— ఆత్మను తెలియగోరు శుభేచ్ఛ."

"యాజ్ఞవల్క్య మహర్షి మంత్రద్రష్ట. మహాభావుకుడు. కవి. మహానుభావుడు. ఆయన స్వయంగా ఒక వేదాన్నే ప్రసాదించాడు. దానికి శుక్లయజుర్వేద మని పేరు. ఆ వేదంలో భాగమైన బృహదారణ్యకోపనిషత్తులో మోస్ట్ సబ్లైమ్ అండ్ లాఫ్టీయస్ట్ థాట్స్ ది హ్యూమన్ మైండ్ కెన్ ఎవర్ ప్రోట్ ఉన్నాయి. ఆ ఉపనిషత్తుకు ఆదిశంకరాచార్యులవారు అద్భుతమైన వ్యాఖ్యానం వ్రాశారు, ఆ ఉపనిషత్తులో ఒక కథ ఉంది. యాజ్ఞవల్క్య మహర్షి పూర్ణ జీవితాన్ని అనుభవించి చివరకు సన్యసించ నిర్ణయించుకుని తన ద్వితీయ కళత్రమైన మైత్రేయిని పిలిచి చెబుతాడు. 'నేను సన్యసించ మన్నాను. నీకు, కాత్యాయినికి వ్యవహారం పరిష్కారం చేస్తాను' అని.

అప్పుడు మైత్రేయి తన భర్తను అడుగుతుంది—"ఈ ప్రపంచంలోని ఐశ్వర్యమంతా లభిస్తే నాకు ఏమైనా అమృతత్వ మొస్తుందా?" అని.

"రాదు. ఈ ప్రపంచంలో నీవు ఐశ్వర్యవంతులలో ఒకరిగా పరిగణించ బడుతావు. ఐశ్వర్య వల్ల అమృత తత్త్వం రాదు" అని యాజ్ఞవల్క్య మహర్షి చెబుతాడు.

మైత్రేయి మళ్ళీ అడుగుతుంది "అయితే దేని వలన అమృతత్వం వస్తుందో అది చెప్పండి. అదే కావాలి కాని నాకు ధనం అక్కర లేదు.

యాజ్ఞవల్క్య మహర్షి సంతోషించి "మైత్రేయీ! నీవు నిజంగా నాకు ప్రియమైన దానవు. నీవు ఎల్లప్పుడూ నాకు ప్రియమైన మాటలనే మాట్లాడితివి. రా కూర్చో. నీకు చెబుతాను. కాని నేను చెప్పే విషయాలను నీవు శ్రద్ధగా వినడమే కాకుండా నేను చెప్పే వాటిని జాగ్రత్తగా మననం చేస్తూ పర్యాలోచించాలి. లేనియెడల వాటి పూర్తి అర్థం భాసించదు. నిజంగా భర్త కోసం కాదు భర్తను ప్రేమించేది తన కోసమే. ఆత్మ కోసమే. అలాగే భార్య, పుత్రులు ధనం, వర్ణాశ్రమ ధర్మాలు. ఈ సృష్టిలో ఉన్న అన్ని పదార్థాలు ఆత్మ ఉనికి వల్లనే, ఆత్మ కోసమే, ప్రియమై ఉన్నాయి. ఏ వస్తువుకు ఆత్మ చైతన్యాన్ని ప్రసాదిస్తుందో, ఆ వస్తువు ఇతర చేతన పదార్థాలకు ప్రియమవౌతుంది. చేతన పదార్థాలే కాదు, అచేతన పదార్థాలుకూడా కొన్ని మనకు ప్రియమవౌతున్నాయి. అంటే అవికూడా ఆత్మసత్తాను పుంజుకున్నవే. ఆదే సత్యం, శివం, సుందరమైనది. దానిని గుర్తెరుగుటయే మానవ జీవితం యొక్క పరమోత్కృష్ట కర్తవ్యం. ఆదే పరమ శృంగారం. స్త్రీ పురుషుల కలయిక, ఆత్మ—ఆత్మతో చేరుట కోసమే జరుగుతూంది. ఈ సూక్ష్మ సత్యం గ్రహించలేక శరీరాలే మన మనుకునే భ్రాంతి వల్ల శరీర గత ప్రక్రియలే పరమానంద మనుకుంటున్నాం."

## 2

గంట కొట్టారు. మాస్టారు లేచి క్లాసు వదిలి వెళ్ళారు. ఆయన వెనకనే ఆడపిల్లలందరూ వెళ్ళారు. మూడో గంటకు క్లాసు విడి పోతుంది. బి. ఎ. తరగతి విద్యార్థులందరూ ఇంగ్లీషు, తెలుగు క్లాసులకు కలుసుకుంటారు. గ్రూపు సబ్జక్టుని లెక్కలు, ఎకనమిక్స్, చరిత్ర క్లాసులకు విడి పోతారు. నిర్మల గ్రూపు ఎకనమిక్స్. నాది లెక్కలు. ఇంగ్లీషు, తెలుగు క్లాసులకే కలుసుకునే వాళ్ళం. లెక్కల గ్రూపు విద్యార్థులు అందరూ, అండమాన్స్ కు చేరుకోవాలి. నేను, రంగరాజు కలిసి వెడుతున్నాం. "మాస్టారు ఇవ్వాళ అద్భుతంగా చెప్పారు పాఠం" అన్నాడు రంగరాజు. నే నేం సమాధానం చెప్పలేదు.

మూడవ గంట అయిన తరవాత లేడీస్ వెయిటింగ్ రూం దగ్గర నిర్మలను కలుసుకున్నాను.

"ఫస్ట్ అవర్ ఎందుకు రాలేదని అడుగుదామని వచ్చావు కదూ"! నిర్మల నవ్వుతూ అంది.

"ఎగ్గొట్టడానికి కారణం తెలుసు. కోపం వచ్చా.

–రేపటినుండి నాలుగు రోజులు క్రిస్మస్ సెలవులు అమ్మాయిగారి దర్శనార్థం వచ్చాను" అతను. "తప్పకుండా. కాని ఇవాళ కాదు. ఎల్లుండి క్రిస్మస్. మీరు మా ఇంటికి రావాలి అమ్మాయిగారు అప్పుడు చెబుతారు" అంది నిర్మల, నవ్వుతూనే.

"థాంక్స్. తప్పకుండా వస్తాను" అన్నాడు.

"శర్మగారూ! ఒక్క అవర్ నేను కనిపించకపోతే నా కేం జరిగిందోనని వస్తారు. మూడు నెలల్లో మన చదువులై పోతాయి గదా. మీరు మీ ఊరు వెళ్ళిపోతారు. అప్పుడు రోజూ నన్ను ఎలాచూస్తారు?" నిర్మల నవ్వుతూ అన్నది.

"పరీక్ష అయిపోయాక ఏం చేస్తానో అప్పుడు చెబుతాను."

"మీరూ వాయిదా వేశారా. నేను రెండు రోజులు వాయిదా వేశాను. మీరు నాలుగు నెలలు వాయిదా వేశారు" నిర్మల నవ్వింది.

నిర్మల నవ్వినప్పుడు బుగ్గల మీద పడే సొట్టలు ఆమెకు వింత సొగసుని కలుగ జేస్తాయి. "ఏమిటి అలా చూస్తున్నారు"? అంది నిర్మల.

"పోనీ. ఎల్లుండి తప్పకుండా రావాలి. మరిచిపోకూడదు. ష్యూర్" అని లేడీస్ వెయిటింగ్ రూమ్‌లోకి పరుగు తీసింది.


లంచ్ అవర్‌లో కృష్ణా కాఫీ హౌస్‌లో కాఫీ తాగే వాళ్ళం. లైబ్రరీలో మేగజైన్స్ చూసేవాళ్ళం. కాని, ఆ రోజు ఆల్ జీబ్రా క్లాసు ఒక్కటే ఉంది. ఆఖరు గంట శ్రీ. శేఖరర్‌గారు ఆ రోజు రాలేదు. ఆ గంటకూడా సెలవే. నిర్మల గ్రూపు వాళ్ళంతా ఇళ్ళకు వెళ్ళిపోయారు. నేను, రంగదాస్ హాస్టల్ రూమ్‌కు తిరిగి వచ్చాం.

గత ఆరు నెలలో నిర్మలతో నా పరిచయం గుర్తుకు వచ్చింది.

బి. ఎ. రెండో సంవత్సరానికి కాలేజీ తెరిచి నప్పుడు నిర్మల కొత్తగా క్లాసులోకి వచ్చింది. పాత విద్యార్థుల మంతా మళ్ళీ కలుసుకున్నాం. ఆ నిర్మల గురించే చర్చ. ఎవరీ అమ్మాయి. ఎక్కడి నుండి వచ్చింది. హాజరు తీసుకునేటప్పుడు నిర్మలా 'పాల్' అని మాస్టారు పిలిచారు. ఆమె హాజరు చెప్పింది. ఆమె క్రిస్టియనా? బెంగాలీయా? ఆమెను ఆ రోజే మొదటిసారిగా చూశాను. ఆమెను పదేపదే చూడాలనిపించింది.

"ఆమె పిలియన్‌తో వచ్చింది" అన్నారు ఎవరో. "లబ్బా కారుకూడా ఉందన్నమాట. మనకు అందని పండులా ఉంది." ఎవరో పెదవి విరిచారు. అందరం నవ్వుకున్నాం. ఆ రోజు మొదటి గంట క్లాసు అయిన తరువాత నిర్మల గురించి పూర్తి వివరాలు కారు డ్రైవరును అడిగి తెలుసుకొచ్చారు విద్యార్థులు. నిర్మల కొత్తగా అసిస్టెంట్ సాల్ట్ కమీషనర్‌గా ట్రాన్స్‌ఫర్ అయి వచ్చిన విజయకుమార్ పాల్‌గారి అమ్మాయి అని, క్రైస్తవులని, వారిది గుంటూరు అని, వైజాగ్ నుంచి బదిలీ అయి వచ్చారని తెలిసింది.

కాలేజీ హాస్టల్ సైన్స్ కాలేజీ ఆవరణలో ఉంది. అక్కడే టెన్నిస్ కోర్టులుకూడా ఉన్నాయి.



మా నాన్నగారు టెన్నిస్ ఆడేవారు. నాకు కూడా టెన్నిస్ నేర్పారు. కాలేజీలో చేరిన దగ్గరనుంచి టెన్నిస్ ఆడేవాణ్ణి. బి. ఎ. మొదటి సంవత్సరం అంతర్ కళాశాలల పోటీలో నాకు ద్వితీయ స్థానం వచ్చింది. ఈ ఏడాది ప్రథమ స్థానం గెలుచు కోవాలనే పట్టుదల పెరిగింది.

కాలేజీ టెన్నిస్ కోర్టులు తెరిచిన రెండు రోజుల తరువాత మా ఫిజికల్ డైరెక్టరు, నిర్మల, నిర్మల నాన్నగారు కారులో వచ్చారు. మా పి. డి. వారిని నాకు పరిచయం చేశారు.

నిర్మలను దగ్గరగా చూడడం అదే మొదటి సారి. చాలా అందమైన అమ్మాయి. నాజూగ్గా ఎలబాస్టర్‌తో మలిచిన గ్రీకు దేవతావిగ్రహంలా ఉంటుంది. టెన్నిస్ ఆటకు వీలుగా పొడుగు పంట్లాము, బుష్‌కోటు వేసుకుని వచ్చింది. ఎదిగిన ఆడపిల్ల లాగూ, చొక్కా వేసుకుని ఉండగా చూడడం అదే మొదటిసారి. కొత్తగా గమ్మత్తుగా ఉంది.

"శర్మా! మీట్ మిస్టర్ విజయకుమార్ పాల్ అండ్ మిస్ నిర్మల పాల్, యువర్ క్లాస్‌మేట్. షి ఆల్ సో ప్లేస్ టెన్నిస్. మీరిద్దరూ టీమ్‌గా

"థాంక్యూ సర్" అన్నాను.

ఆ సాయంత్రం రెండు సెట్లు ఆడాం. నిర్మల, నేను పార్ట్‌నర్స్. పాల్‌గారు, ఫిజికల్ డైరెక్టర్ గారు పార్ట్‌నర్స్. ఇదే మొదటిసారి అమ్మాయితో కలిసి ఆడడం - కొత్త ఉత్సాహం ఇచ్చింది.

పాల్‌గారు చాలా బాగా ఆడారు. నేను, నిర్మల నేర్పుగా ఆడి మొదటి సెట్టు గెల్చుకొన్నాం. తరువాత రెండో సెట్టులో పాల్ నిర్మల పార్ట్‌నర్స్‌గా, నేను ఫిజికల్ డైరెక్టరు పార్ట్‌నర్‌గా ఆడాం. అయినా ఎంతో శ్రమించి ఆ సెట్టు కూడా గెలిచాం. సెట్టు అయిపోయాక పాల్‌గారు, నిర్మల షేక్‌హాండ్ ఇచ్చారు. ఒక ఆడపిల్లతో షేకుహాండు చెయ్యడం అదే మొదటిసారి. కొత్త అనుభూతి. ఒళ్ళంతా చెమటలు పట్టాయి. తువ్వాలుతో తుడుచుకుని, స్వెటరు తొడుక్కున్నాను.

"మిస్టర్ శర్మా! యు ప్లే వెరీ వెల్. బాయిస్ లైక్ యు షుడ్ నాట్ రాట్ ఇన్ ప్లేసెస్ లైక్ దిస్. ఆపర్ట్యూనిటీస్ ఫర్ ఇంప్రూవ్‌మెంట్ అండ్ రికగ్నిషన్ ఆర్ మోర్ ఎవైలబుల్ ఇన్ మేజర్ సిటీస్" అన్నారు.

[illegible] పరిచయం చేయండి."

"[illegible]" అన్నాను. [illegible]

రంగనాథ [illegible] టెన్నిస్ కోర్టుకు వచ్చాడు. [illegible] అన్నా[illegible].


"రాజా! తలనొప్పి [illegible]" అన్నాను.

"రేపు" అని [illegible] ఇచ్చాను. "అయితే ఒక [illegible] [illegible] [illegible]" అన్నాడు రాజా.

[illegible] అన్నాను.

"[illegible]" అని రేపు కూర్చున్నాడు రాజా.

"కాఫీ త్రాగుతూ మాట్లాడుకుందాం" అన్నాను.



కలువలు — [illegible]

ఆడితే ఈ ఏడాది యూనివర్సిటీకి మిక్స్‌డ్ డబుల్స్ కట్టిస్తాను" అన్నారు మా ఫిజికల్ డైరెక్టరు.

"గ్లాడ్ టు మీటు యు సర్" అని విజయ కుమార్ పాల్‌గారికి నా చెయ్యి అందిచ్చాను.

"గ్లాడ్ టు మీట్ యు మై యంగ్ బోయ్!" అన్నారు విజయకుమార్ పెద్దగా.

"గ్లాడ్ టు మీట్ యు మిస్ నిర్మలా" అన్నాను.

"నమస్కారమండి. మీరు లాస్ట్ ఇయర్ ఇంటర్ కాలేజి మీట్‌లో రనర్ అప్‌ట. ఫిజికల్ డైరెక్టరు గారు చెప్పారు. శర్మగా రెవరో రన్నర్ అప్ వచ్చారని వైజాగ్‌లోనే విన్నాను. కాని మిమ్మల్ని చూడలేదు. మీ దర్శనభాగ్యం కలిగింది. చాలా సంతోషంగా ఉందండి."

"శర్మది ష్యూర్ విన్ అనుకున్నాను. నేరోగా మిస్సయ్యాడు." అన్నారు మా ఫిజికల్ డైరెక్టర్.

"ఐయామ్ ఎ మెంబర్ ఆఫ్ ది కాస్మోపాలిటన్ క్లబ్. వుయ్ ప్లే టెన్నిస్ దేర్ ఐషల్ గ్లాడ్ యు" అన్నారు పాల్‌గారు. కాస్మోపాలిటన్ క్లబ్ మైన్స్ కాలేజి ఆవరణకు పక్కనే ఉంది.

"నేనూ అదే అనుకుంటున్నానండి" అన్నాను.

నన్నూ, నిర్మలను చూపిస్తూ "యూ బోత్ ప్లే యాజ్ ఎ టీమ్. యు కెన్ ఎంటర్ ఫర్ మిక్స్‌డ్ డబుల్స్ ఆల్‌సో" అని సలహా ఇచ్చారు పాల్‌గారు. ఆయన పరిచయం అయిన దగ్గర నుండి ఆంగ్ల భాషలోనే మాట్లాడారు. తెలుగు మాట్లాడడం అంతగా రాదేమో అనుకున్నాను.

"అలాగేనండి" అన్నాను.

"వస్తానండి. గుడ్ నైట్" అని చెప్పి నిర్మల, ఆమె తండ్రి పి. డి. గారితో కలిసి వెళ్ళిపోయింది.

నిర్మలతో పరిచయం అలా టెన్నిస్ కోర్టులో జరిగింది. వారు వెళ్ళిపోయిన తరువాత నా తోటి టెన్నిస్ ఆటగాళ్ళందరూ — ఆడపిల్ల షేక్‌హాండ్ కొట్టేశావు. మీరిద్దరూ నేచర్ మేడ్ పార్ట్‌నర్స్‌గా ఉన్నారు. అందచందాలలో ఈడు, జోడు బాగా కుదిరింది అని వేళాకోళం పట్టించారు. నిజమే. ఆడపిల్ల షేక్‌హాండ్ తీసుకోవడం ఒక కొత్త థ్రిల్.

"చూడు శర్మా! పి. డి. పార్షియాలిటీ. నిర్మలను

మా హాస్టల్ ప్రక్కనే ఒక కాఫీ హోటల్ ఉంది. ఒక టాబ్లెట్ కొని రాజా కిచ్చాను. రాజా కాఫీ త్రాగుతోంటే టెన్నిస్ కోర్టులో జరిగినదంతా చెప్పాను.

నాకు రాజా మంచి స్నేహితుడు. వాళ్ళది చింతపల్లి. ఇద్దరం ఒకేసారి కాలేజీలో చేరాం. ఇంటర్ మీడియట్, బి. ఎ. లలో కూడా ఒకే గ్రూపు. ఇద్దరం ఈ మూడు సంవత్సరాల నుండి హాస్టల్‌లో ఒకే గదిలో ఉన్నాం. సెలవులకు ఇంటికి కలిసి వెళ్ళేవాళ్ళం. సెలవుల నుంచి తిరిగి కాలేజీకి కలిసి వచ్చేవాళ్ళం. గడచిన మూడు సంవత్సరాలలో మా మధ్య స్నేహం ప్రగాఢమైంది.

రాజా కణతలు పట్టుకొని కూర్చున్నాడు.

"ఎలా ఉంది రాజా?" అని అడిగాను.

"తలనొప్పి కన్నా నిర్మలా, నువ్వూ ఆడుతోంటే చూడలేకపోయానే అన్న బాధ ఎక్కువగా ఉంది" అన్నాడు రాజా.

"ఏడ్చావులే రేపు చూద్దువుగాని" అన్నాను.


ఇద్దరం నవ్వుకొన్నాం.

హాస్టల్‌కు తిరిగి వచ్చిన తరువాత రాజా పడుకొని

# ఝూల్‌తా మినార్



రాజ్‌పూర్ మసీదు



సిద్ది బషీర్ మసీదు

రచన, ఫొటోలు: అంబల్ల జనార్దన్

గుజరాత్ రాష్ట్రానికి రాజధానిగా ఉన్న అహమ్మదాబాద్ మన దేశంలోని ముఖ్య పట్టణాలలో ఒకటి. క్రీస్తుశకం 1411 లో అహమ్మద్ షా అనే రాజు ఈ నగరమును నిర్మించిన నాటినుండి దీనికి అహమ్మదాబాద్ అనే పేరు వచ్చింది.

ఈ నగరంలో 15, 16, 17 శతాబ్దాలలో అప్పటి మహమ్మదీయ రాజులు కట్టించిన ఎన్నో కట్టడాలు ఇంకా చెక్కు చెదరకుండా ఉన్నవి.

షా ఆలమ్ దర్వాజా, రాణీసిప్రి మసీదు, రాజుపూర్ బీబీ మసీదు, సిద్దిబషీర్ మసీదు, తీన్ దర్వాజా, ఢిల్లీ దర్వాజా మొదలగు కట్టడములు అప్పటి శిల్ప కళా నైపుణ్యానికి మచ్చుతునకలు.

పదిహేనవ శతాబ్దంలో కట్టించిన సిద్దిబషీర్ మసీదులోని రెండుబురుజులు, పదునారవ శతాబ్దంలో కట్టించిన రాజుపూర్ బీబీ మసీదులోని రెండు బురుజులు ఝూల్‌తా మినారా అనే పేరుతో ఈ నగరానికి వచ్చే ప్రతి యాత్రికుని ఆకర్షిస్తున్నవి.

వీటి విశేషం ఏమిటంటే, రెండు బురుజులలో ఏ ఒకటి కదిపినా, రెండవది కూడా కదులుతుంది. ఇన్ని సంవత్సరాల నుండి రోజూ కొన్ని వందల సార్లు ఊపినా చెక్కుచెదరకుండా నిలుమున్న ఈ ఝూల్‌తా మినారా ప్రపంచ శాస్త్రవేత్తలకు ఒక సవాలుగానే ఇప్పటికీ ఉంది.

చిత్రమైన ఈ బురుజుల కట్టడ రహస్యాన్ని ఛేదించడానికి ఎందరో శిల్ప నిపుణులు, ఇంజనీర్లు ప్రయత్నించి విఫలులయ్యారు. రాజుపూర్ బీబీ మసీదులోని ఒక బురుజు పై భాగం ఈ ప్రయత్నములలోనే కూలిపోయినది.

అహమ్మదాబాద్ స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ అండ్ ప్లానింగ్‌లో హ్యూమానిటీస్ డిపార్టుమెంటు హెడ్‌గా ఉన్న డాక్టర్ పసూభాయి ఈ రహస్యాన్ని ఛేదించడంలో చాలావరకు కృతకృత్యులయ్యారు.

అహమ్మదాబాద్ నగరానికి ప్రత్యేక ఆకర్షణగా ఉన్న ఝూల్‌తా మినారా (ఊగే బురుజులు) ప్రతివారూ సందర్శించదగినవి.

---

రెస్టు తీసుకొన్నాడు. ఆ సాయంత్రం నిర్మలతో పరిచయం కొత్త అనుభూతి. రెండో సెట్టు నెగ్గిన తరవాత ఆమె నవ్వుతూ పరిగెత్తుకొంటూ వచ్చి నెట్ అవతల నుంచి చెయ్యి చాపి "వెల్ ప్లేడ్ శర్మ గారు, వెరీ వెల్ ప్లేడ్" అని అభినందించింది. మా మధ్య నెట్ ఒకటే అడ్డు. నవ్వితే ఆమె రెండు బుగ్గల మీద పడే సొట్టలు ఆమె అందాన్ని మరీ ఇనుమడింప జేసేవి. ఆమె రూపం నా కనులముందు పదే పదే భాసించసాగింది. ఆమె ప్రాతిభాసిక రూపం చుట్టూ ఎన్నో ఊహలు అలలల్లుకోసాగాయి. మా కాలేజీలో ఎంతో మంది విద్యార్థినులుండేవారు. ఏ ఆడపిల్లా నన్ను ఆకర్షించలేదు. కాని, ఈ రోజు నిర్మల నా మనోక్షేత్రంలో ప్రవేశించింది. లోన ఏదో తెలియని ఆనందం ఘుప్పిరి గొన్నది. నాలోని భావావేశం గేయరూపాన్ని ధరించింది.

మురిసినవి నా మదిని
మధుర భావా లెన్నో
మధువుకై నెరయూడు
మధుపాల వోలె;
విరిసినవి నా లోన
వేయి తలపులు చాల,
వ్యోమ వారాశిలో
తారకల వోలె.

చివురించె నా లోన
చిరునగవులు వేయి
యువ్వనపు గాలితో
మల్లియల వోలె.
స్పందించె నాలోన
మధురంపు తలపొకటి,
నీలమేఘుని ఇంటి
బవరాలి వోలె.
మోకరించెను నాదు
ఎదలోని పరువెల్ల
ఆదిదేవుని చెంత
ఆరాధికల వోలె.
స్వీకరింపుము నాదు
హృదయ సౌరభ మిదిగో
దాచి యుంచితి నీకై
వేయి తనువుల నుంచీ.

గేయ రచన పూర్తి అయ్యేసరికి రాజా లేచాడు.

'భోజనానికి వెళ్దామా' అన్నాడు.

"తల నొప్పి తగ్గిందా రాజా!"

"కొంచెం సర్దుకొంది. లే భోజనానికి వెళదాం" అన్నాడు.

నేను వ్రాసిన గేయాన్ని రాజుకు చూపించాను.

"ఇంతవరకూ బాగున్నావు. ఇప్పుడే ఏమొచ్చిందిరా బాబూ" అని వేళాకోళం చేశాడు రాజా. ఇద్దరం నవ్వుకొన్నాం.

(సశేషం)

# విపంచి

## బి. ఎల్. సత్యనారాయణశాస్త్రి

### జరిగిన కథ

తెలుగు ఇంగ్లీషు క్లాసులలో మాత్రమే కలుసుకునే శర్మ, నిర్మల ప్రేమించుకున్నారు. తెలుగు మాస్టారు చెప్పిన శృంగార కథ, వారిరువురిలో వలపులను రేపింది. నిర్మల అతనిని, క్రిస్మస్‌నాడు పార్టీకి పిలిచింది. అసలు నిర్మలతో శర్మ పరిచయం టెన్నిస్ కోర్టులో. వాళ్ళిద్దరూ టెన్నిస్ పార్ట్‌నర్స్. ఆమెను కలుసుకున్న రోజునే, ప్రేమలోపడి, ఓ గేయం రాసుకున్నాడు శర్మ నిర్మలకు బహుమతి ఇవ్వటానికి,

(క్రిందటి సంచిక తరువాయి)

మరునాడు సాయంత్రం పాల్ గారు కారులో నిర్మలను తీసుకుని వచ్చి టెన్నిస్ కోర్టులో దిగబెట్టారు. ఆయన్ని రెండు సెట్టులు ఆడండని ఆహ్వానించాను. ఆయన "నాకు క్లబ్‌లో మీటింగు ఉంది. మీరు ఆడుతూ ఉండండి. నేను వచ్చి నిర్మలను తీసుకుని వెడతాను" అన్నారు. నిర్మలను రాజుకు, ఇతర టెన్నిస్ ఆటగాళ్ళకు పరిచయం చేశాను. నిర్మల నేను ఒక సెట్ సింగిల్స్ ఆడాం. ఇంకో సెట్టు నిర్మల నేను పార్ట్‌నర్స్‌గా డబుల్స్ ఆడాం. ఆ సెట్టు చాలా రసవత్తరంగా జరిగింది. చివరకు తొమ్మిది గేములు గెల్చుకున్నాం. నిర్మల అలసిపోయి ఉన్నది. ఒళ్ళంతా చెమట పట్టేశాయి. వర్షం, మబ్బులు లేకపోతే, జూలై ఆగస్టు నెలలు కూడా వేసవిలాగే ఉంటాయి. ఆట అయిపోయాక కుర్చీలో కూర్చున్నాను.

"చాలా థ్రిల్లింగ్‌గా ఉందండి సెట్. ఇంత మారథన్ సెట్ నేనెప్పుడూ ఆడలేదు" అన్నది నిర్మల.

"బాగా అలసి పోయారు కదూ. ఇంతసేపు మిమ్మల్ని ఆడించకుండా ఉండ వలసింది" అన్నాను.

నిర్మల నా కళ్ళలోకి చూసింది. పికర్ డ్రింక్స్ తెచ్చాడు. డ్రింక్ సిప్ చేస్తూ "శర్మగారూ! నాదో రిక్వెస్ట్. ఐయామ్ పూర్ ఇన్ తెలుగు. నాకు మీ నోట్సు, కాంపోజిషన్స్ ఇస్తే నేను ఎక్కించుకుని ఇస్తాను. మీరు గేయాలు, పద్యాలు వ్రాస్తారని మేగజైన్స్‌కి కాంట్రిబ్యూట్ చేస్తుంటారని గరల్ స్టూడెంట్సు చెప్పారు. మీరు వ్రాసిన గేయాలు చూపిస్తారా?" అని అడిగింది నిర్మల.

"... రాజుతో మాట్లాడుతూ ఉండండి. రూమ్‌లోంచి తెచ్చి ఇస్తాను" అని చెప్పాను.

రూమ్‌కు వెళ్ళి తెలుగు నోట్సు, కాంపోజిషన్ పుస్తకం, క్రితం రోజు వ్రాసిన గేయానికి కాపీ వ్రాసి "నిర్మలకు—శర్మ" అని సంతకం పెట్టి తెచ్చాను.

నిర్మలకు పుస్తకాలు ఇచ్చి, గేయ ప్రతిని ఆమె చేతులలో పెడుతూ—"ఇది ఒక మధుర సమర్పణ" అన్నాను. రాజు వైపు చూశాను. నా భావాన్ని గ్రహించి రాజు ఆమె ప్రక్కనుండి లేచి వెళ్ళిపోయాడు.

నిర్మల గేయం చదివింది. ఆమెలో సిగ్గు ద్యోతకమైంది. "ఇదొక టేనా గేయం" అంది తలవంచుకొని.

"నావద్ద ఇప్పుడు ఒకటే గేయం ఉంది." అన్నాను ఆమె వైపు చూస్తూ.

ఆమె నవ్వుతూ ఆ గేయ ప్రతిని నాకు తిరిగి ఇయ్యబోయింది. "ఈ కాపీ మీకోసమే వ్రాశాను ఈ గేయం నిన్న సాయంత్రం నాలో కలిగిన మధురానుభూతికి ప్రతిధ్వని—కీప్ ఇట్" అన్నాను.

ఆమె ఆ కాగితాన్ని మడిచి నే నిచ్చిన నోటు పుస్తకాలలో పెట్టుకుంది.

పాల్‌గారు వచ్చారు. నిర్మలను కారు వరకు సాగనంపి వచ్చాను.

"హౌ వజ్ గోయింగ్ టు డే" అని అడిగారు పాల్‌గారు.

"వుయ్ ప్లేడ్ ఎ మారథన్ సైన్—సైన్ గేమ్ డబుల్స్ సెట్" అన్నాను.

"కీప్ ఇట్ అప్. గుడ్ నైట్" అని కారు స్టార్టు చేశారు. నిర్మలకు, పాల్‌గారికి గుడ్‌నైట్ చెప్పి హాస్టలుకు వచ్చాను.

"ఏమిరా నీ ధైర్యం ఆ గేయం ఆమెకు ఇచ్చావు" అని అడిగాడు రాజు.

"ఆమె అడిగింది. నేను ఇచ్చాను. ధైర్యానికేముంది. ఆమె ఇన్‌స్పైర్ చేసిన గేయం ఆమెకే ఇచ్చాను. ఆమెతో అదే చెప్పాను" అన్నాను.

"కథ చాలా దూరం వచ్చింది. జాగ్రత్త" అన్నాడు రాజు.

"ఏడ్చావులే నీ సదుబోధ" అన్నాను. నవ్వుకున్నాం.

* * *

మరునాడు శనివారం. మధ్యాహ్నం క్లాసులులేవు. నిర్మల కాలేజీలో కలుసుకుంది. "శర్మగారూ! ఈ సాయంత్రం టెన్నిస్‌కు రాను. నేనూ, మమ్మీగారూ సినిమాకు వెళతాం. నాన్నగారూ కేంప్ వెళ్ళారు. సోమవారంగాని రారు. మన సంస్కృతి నాగరికత అన్న వ్యాసం జటిలంగా ఉంది. రేపు ఆదివారం మీకు వీలైతే ఒకసారి మా ఇంటికి వస్తారా. డిస్కస్ చేద్దాం" అని అడిగింది.

"అలాగే. రాజు, నేను రేపు మోర్నింగ్ షోకు వెడతాం. మధ్యాహ్నం వస్తాను" అని అంగీకారం తెలియ జేశాను.

"థాంక్సండి" అని చెప్పి ఎంతో ఉత్సాహంగా వెళ్ళింది.

నిర్మల నేను వ్రాసి ఇచ్చిన గేయానికి అఫెండ్ కాలేదు. పైన్ను వాళ్ళ ఇంటికి రమ్మని పిలిచింది. పాజిటివ్ రెస్పాన్స్? ఆ ఊహ నాలో ఆనంద రేఖను చిత్రించింది. కాలేజీ నుంచి హాస్టలుకు వస్తూ ఎంతో ఉత్సాహంగా రాజుతో చెప్పాను—నిర్మల నన్ను వాళ్ళ ఇంటికి ఆహ్వానించిందని.


"చూడు రాజూ! ఒకరోజు వేళా విశేషమంటారు. పదిరోజుల క్రితం కాలేజీ తెరచినప్పుడు నిర్మలను మొదటిసారిగా చూశాను. ఆమెను చూడగానే ఏదో తెలియని భావం నాలో భాసించింది. కాళిదాసు అదే వర్ణిస్తాడు. దుష్యంతునికీ, శకుంతలకు, ప్రథమ సమాగమంలోనే పరస్పరానురాగం అంకురించిందని. దానికి కారణం ఏ జన్మ సంస్కారమో అంటాడు." అన్నాను.

"శర్మా! అది కథ వాస్తవంలో అలా జరగడం కష్టం" అన్నాడు రాజు.

"కాదు రాజూ. కవి యొక్క ఏ ఊహైనా వాస్తవాన్ని ఆధారం చేసుకుని, పండిన అనుభవం లోంచి ప్రకటీకృత మౌతుంది. మొదటిరోజున ఆమెను చూచినప్పుడు నాలో కలిగిన భావాలు చాలా చిత్రంగా ఉన్నాయి. మన కాలేజీలో ఇంత మంది ఆడపిల్లలు ఉన్నారు గదా. వారిలో ఏ ఒక్కరూ నన్నాకర్షించలేకపోయారు. పెళ్ళి చూపులు జరుగుతాయి. అంతవరకూ ఏ ముక్కూ మొగమూ ఎరుగని ఇద్దరి మధ్య పరస్పర వీక్షణలో అంగీకృతి ఏర్పడుతుంది. అది ప్రథమ సమాగమంలో ఏర్పడే అనురాగం కాదా. ఆ మొదటి చూపే వారిని జీవితాంతం బంధించదా! చిత్రమేమిటంటే మన ప్రాంతంలో ఆడపిల్లలు అరుదుగా టెన్నిస్ ఆడతారు. విశాఖపట్నం, గుంటూరులలో ఆడతారుట. క్రితం ఏడాది యూనివర్సిటీ స్త్రీల టెన్నిస్ పోటీలు కూడా నిర్వహించింది. మెడికల్ కాలేజీలో స్త్రీల పోటీలు జరిగాయి.

నా రౌండ్స్ అన్నీ యూనివర్సిటీలోనే వచ్చాయి. క్రితం ఏడాది విశాఖపట్నం లో చదివింది కదా. ఆమెను టెన్నిస్ పోటీలలో కూడా చూడలేదు. టెన్నిస్ ఆటనెపంగా మా ఇద్దరికీ పరిచయం ఏర్పడ మేమిటి, దుష్యంతుడు వేట నెపంగా శకుంతలను చూచినట్లు కాకపోతే." అన్నాను.

"శర్మా! శకుంతలా— దుష్యంతులను తీసుకొని వస్తున్నావు అంతవరకూ వచ్చిందా వ్యవహారం. కాని ఒక్క విషయం మరుస్తున్నావు. దుష్యంతుడు క్షత్రియుడు. ఆశ్రమంలోనికి వచ్చి శకుంతలను చూచి నా దృష్టి ముని కన్య మీదకు మరులుతోందేనని సంశయంతో పడ్డాడు.



విశ్వామిత్ర తనూజ అని తెలుసుకుని ఊరట పడ్డాడు. మరి నువ్వు నిర్మలని బ్రాహ్మణ క్రిస్టియన్ చేస్తావా? మనదేశంలో ముఖ్యంగా మన రాష్ట్రంలో హరిజనులే ఎక్కువగా మతం మార్చుకున్నవారు. మహాత్ముడు హరిజనోద్ధరణ కార్యక్రమం చేపట్టక పోతే ఈ పాటికి పూర్తిగా వారంతా మతాంతరులై ఉండేవారు. ఇక నువ్వు సమర్థించుకోడానికి అరుంధతి— వశిష్ఠుల కథకూడా చెబుతావా'' అని రాజా పెద్దగా నవ్వాడు.

''నిజమే రాజా! నువ్వు చెప్పింది నిజమే. కొద్ది రోజుల క్రితం మనం వేణుగోపాలస్వామి గుడిలో, గీతా ప్రవచనం చేస్తున్నాయనను చూశాం గుర్తుందా? బ్రహ్మ వర్చస్సుతో వెలిగిపోతున్నాడను కొన్నాం. జ్ఞాపకం ఉందా. ఆయన పాకలి వాడట'' అన్నాను.

''ఏమిటీ—నిజంగా! ఎవరు చెప్పారు?'' తన ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశాడు రాజా.

''మన లైబ్రేరియన్‌గారు చెప్పారు. పురాణంలో ఆయన్ను చూశాను. ఇవ్వాళ లైబ్రరీలో అడిగాను. ఆయన చెప్పారు. తులసీ రామాయణం చదివి అద్భుతంగా వ్యాఖ్యానం చెబుతారట. అది వారి జన్మ సంస్కారం. నిర్మల రూపం. వర్చస్సు, గుణగణాలు ఆమెను సంస్కార వంతురాలినిగా చెయ్యవచ్చు కదా! స్త్రీ రత్నం దుష్కులాదపి అని పెద్దలు చెబుతారు...'' రాజా చెవులు మూసుకుని నన్నింక మాట్లాడనివ్వలేదు. హాస్టలు వచ్చేసింది. గది తాళం తీస్తూ—

''శర్మా! నిన్ను డిఫెండ్ చేసుకోడానికి— ఏవేవో చెబుతావు. నీతో ఆర్గ్యూ చెయ్యను. నీ డిబేటింగ్ టాలెంట్‌కు హేట్సాఫ్. నాకు ఆకలి వేస్తోంది. భోజనానికి పోదాం పద'' అంటూ పుస్తకాలు మంచం మీదకు విసిరేశాడు రాజా.

''ఇది వినరా'' అని చెప్పబోతుంటే 'నేను వినను' అంటూ చెవులు మూసుకుని భోజనాల శాలకు బయలుదేరాడు. రాజా వెనకనే నేను భోజనానికి వెళ్ళాను.

## 4

ఆదివారం సాయంత్రం నిర్మల ఇంటికి వెళ్ళాను. జిల్లా కలెక్టరు బంగళా ఇవతల, కాకినాడ—పిఠాపురం రోడ్డును ఆనుకొని అసిస్టెంట్ సేల్స్ కమీషనర్ బంగాళా ఉంది. జిల్లా పోలీసు కార్యాలయం దగ్గర సిటీ బస్సు దిగాను. నిర్మల వాళ్ళ బంగళా కాంపౌండ్ ఇవతల ఎవరితోనో మాట్లాడుతూ ఉంది. నన్ను చూచిన వెంటనే పది గజాలు ముందుకు వచ్చి—

''రండి రండి. మీకోసమే చూస్తున్నాను'' అని ఆహ్వానించింది. క్రైస్తవుల ఇళ్ళకు వెళ్ళడం

సీరియల్

ఇదే మొదటి సారి. వారి ఆచార వ్యవహారాలు నాకు తెలియవు. కొత్తగా ఉంది. పోర్టికోలోంచి మెయిన్ హాలులోకి వెళ్ళాం. ఎదురుగా గోడకు సిలువమీద ఏసుక్రీస్తు పటం ఉంది. సోఫాలో ఎవరో స్త్రీ కూర్చుని ఉంది. నల్లగా సన్నగా పొడుగ్గా ఉంది ఆమె. ఆమెకు, నిర్మలకు పోలికలు లేవు. నన్ను చూస్తూనే ఆమె లేచి నిలబడింది.

"పిన్నీ! వీరే శర్మగారు" అని ఆమెకు నన్ను పరిచయం చేసింది నిర్మల. నేను ఆమెకు నమస్కరించాను. ఆమె "రండి, కూర్చోండి. టీ తీసుకుని వస్తాను" అని చెప్పి లోనికి వెళ్ళారు.

"నిర్మల గారూ! మీ అమ్మగారు ఇక్కడలేరా?" అని అడిగాను మనసులో సంశయంతోనే.

నిర్మల తలవంచుకొని "మా అమ్మ నా పదవ ఏట మశూచికంతో పోయింది. తరువాత మా నాన్న గారు ఈ పిన్నిని వివాహం చేసుకున్నారు. పిన్ని బి. ఎ. పాసయింది. చాలా మంచిది" అని చెప్పింది

"ఐయామ్ వెరీ సారీ నిర్మలగారూ! మీకు బ్రదర్స్ గాని, సిస్టర్స్‌గాని ఎవరైనా ఉన్నారా?" అని అడిగాను—ఆ ఇంటిలో పిల్లలున్న హడావిడి ఏం కనిపించక.

"లేరండి. మా మదర్‌కి నేనొక్కర్తెనే. మా పిన్నికి ఇంకా పిల్లలు కలుగ లేదు" అని చెప్పింది నిర్మల.

నిర్మల పిన్నిగారు ఒక ట్రేలో బిస్కట్లు, టీ తీసుకుని వచ్చారు. నిర్మల బిస్కట్లు ఉన్న ప్లేటు నాచేతి కందించింది.

"శర్మగారు టెన్నిస్ బాగా ఆడతారు, పిన్నీ! లాస్ట్ ఇయర్ ఇంటర్ కాలేజియేట్ పోటీలలో రన్నర్ అప్ వచ్చారు. స్పీకింగ్‌లో కూడా ఫార్వర్డ్. మంచి గేయాలు వ్రాస్తారుట."

"అయిపోయిందా మీ పొగడ్త" అన్నాను నవ్వుతూ.

"నేను చెప్పిన దాంట్లో పొగడ్త ఏముంది, శర్మగారూ! టెన్నిస్‌లో ఇంటర్ కాలేజియేట్ రన్నర్ అప్ ఫాక్ట్. మీకు ఫస్ట్ ఇయర్ యాన్యువల్స్‌లో ఫస్ట్ మార్కులు వచ్చాయి.

లెక్చరర్ మీ మార్కులు చెబుతుంటే నేను కూడా స్వయంగా విన్నాను. ఇంక గేయాల సంగతి" కొంచెం తటపటాయించి—"నా ఫ్రెండ్స్ అందరూ చెప్పారు. ఇది ఒక్కటే నేను స్వయంగా ఎరుగనిది" అంటూ నిర్మల నావైపు చూసింది.

ఆమె అభిప్రాయాన్ని గ్రహించ గలిగాను.

"నౌ ఐ ఎగ్రీ విత్ యువర్ స్టేట్‌మెంట్స్" నవ్వుతూ అన్నాను. నిర్మల టీ కప్పు అందించింది.

"థాంక్యూ" అని ఆ టీ కప్పు అందు కున్నాను.

టీ త్రాగుతూ ఉండగా మా కాలేజి కబుర్లు వచ్చాయి.

"సుమారు ఇరవై సంవత్సరాల క్రితం కలెక్టరు బంగళా కట్టక పూర్వం జిల్లా కలెక్టరు బంగళా మనకాలేజీలో ఉండేదిట. అందుచేత టెన్నిస్ కోర్టులు సైన్స్ కాలేజీలోనే వేశారు. క్రితం ఏడాది టెన్నిస్ కోర్టులు ఆర్ట్స్ కాలేజీ ఆవరణలోకి మార్చడం గురించి చర్చకు వచ్చింది. కాని కాలేజిని రెండు సంవత్సరాలలో ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నది. అందుచేత టెన్నిస్ కోర్టులను ఆర్ట్స్ కాలేజికి మార్చడం జరగలేదు" అని చెప్పాను.

"కాలేజీ నిర్వహణను ప్రభుత్వం ఎందుకు తీసుకుంటుందండి" అని అడిగింది నిర్మల.

"స్వాతంత్ర్యం వచ్చిన తరువాత జమీందారీల రద్దు శాసనమైంది కదా. పిఠాపురం రాజావారి జమీని ప్రభుత్వం స్వాధీన పరచుకుంది. అందుచేత కాలేజీ నిర్వహణ స్వయంగా భరించలేమని, ప్రభుత్వమే దానిని చేపట్టాలని రాజావారు సూచించారుట. దాని మీద ప్రభుత్వం కాలేజీని స్వాధీనం చేసుకుబోతోంది" అని చెప్పాను.

టీ త్రాగడమయింది. ఖాళీ కప్పులు, ప్లేట్లు ట్రేలో పెట్టుకొని నిర్మల లోనికి తీసుకొని వెళ్ళింది.

"మిసెస్ పాల్ గారు బజారునుంచి వస్తూ నిర్మలను పిక్ అప్ చేసుకుందామని కాలేజీకి వచ్చాం. అప్పుడు చూచాను మీ కాలేజీ. చాలా పెద్ద గ్రౌండ్స్ ఉన్నాయి కాలేజీకి. విశాలమైన ఆవరణ. పెద్ద భవంతులు. అన్నిటికన్నా కాలేజీలోని ఆ రెండు పెద్ద మర్రిచెట్లు ఎంతో అందంగా ఉన్నాయండి" అన్నారు నిర్మల సవతి తల్లి.

"అవునండి. మాది అదృష్టమైన కళాశాల. పేరు గాంచిన అధ్యాపక బృందం మా కాలేజీకి ఆంధ్రదేశంలో ఒక విశిష్ట స్థానాన్ని సంపాదించారు." అన్నాను.

"మీ కాలేజీకి మా గుంటూరులో కూడా మంచి పేరుందండి." అన్నారు మిసెస్ పాల్.

నిర్మల—'విద్యాంధ్ర వ్యాసములు' పుస్తకాన్ని తీసుకొనివచ్చి, నా ఎదురుగా ఉన్న టీపాయ్ మీద పెట్టింది. ఆ పుస్తకంలో వ్యాసం 'మన సంస్కృతి—నాగరికత' శ్రీ పిల్లలమర్రి వెంకట హనుమంతరావుగారు వ్రాశారు. హనుమంతరావు గారు గుంటూరు హిందూ కాలేజీలో లెక్చరర్ పని చేసేవారు. నిర్మల ఆ పుస్తకం తెరచి ఆ వ్యాసాన్ని తీసి ఆ పుస్తకాన్ని నా చేతులలో పెట్టింది.

"ఈ వ్యాసం జటిలంగా హై స్టైల్‌లో వ్రాశారండి రచయిత. నాకు కొరుకుడు పడలేదు. కొంచెం పాయింట్స్ కింద చెబితే నోట్ చేసుకొంటాను" అంది నిర్మల.

"మానసిక సంస్కార జనితమైనది సంస్కృతి. అదిముఖ్యంగా మానవుల హృదయ వైశాల్యమునకు చిహ్నము. ఇక్కడ హృదయమంటే ఉన్నత మానసిక — బౌద్ధిక భావ నిలయమని. రక్త ప్రసార మొనర్చే తొలుతిత్తి కాదు. ప్రస్ఫుటమైన బౌద్ధిక చేతన మానవులను ఇతర జీవజంతుజాలము నుండి విభాగ మొనర్చుచున్నది. మనకొక సామెత ఉన్నది. మనిషి లోన ఎదగవలె, పశువు బయట ఎదగవలెనని. మానవునిలోని ఈ లో ఎదుగుదలను సూచించునదే సంస్కృతి.

"అయితే తరతరములనుండి పాడు కొన్న మన సంస్కృతి ఎటువంటిది? దాని విశిష్టత ఏమి? భారతీయ సంస్కృతికి, భారతీయ విజ్ఞానమునకు, భారతీయ మతములకు ఆధారములు వేదములు. ఏకాగ్రతతో మహర్షులు మానవ జీవితాలలోని ఒడుదుడుకులను, బాధలను ఎరిగినవారై మనకు కొన్ని ఒరవడులను ఏర్పరచియున్నారు. అవి మానవుని ఒక మెట్టునుండి పై మెట్టు ఎక్కునట్లు చేసి పూర్ణత్వ సిద్ధిని కలుగజేయుటకు తిన్నని మార్గములు. మహర్షులు సూచించిన ఆ ఒరవడులు ధర్మార్థ కామమోక్షముల నెడి పురుషార్థములు. ఈ పురుషార్థ సిద్ధి కోసం బ్రహ్మచర్య, గృహస్థ, వానప్రస్థ, సన్యాసాశ్రమములలో ధర్మదీక్ష కలిగి జీవితములను గడిపి మోక్షమనే పరమ పురుషార్థమును పొందునట్లు చేయునది మన సంస్కృతి.

"సత్యమునే పలుకుచు, ధర్మచరితులై, మాతా పిత గురుజనులను, అతిథి అభ్యాగతులను దేవతలుగా పూజించుచూ, ధార్మిక జీవితములను గడుపుడను వేద నిర్దేశముపై ఆధారపడి యున్నది. మన సంస్కృతి, భారతీయ జీవన విధానము ఋషి ప్రోక్తము. మన సాంప్రదాయములు సత్యభాషణము, పరమత సహిష్ణుత. అహింస అను ముఖ్య సూత్రములపై ఆధారపడి యున్నవి. మన జీవితములను గడుపుటకు, ధర్మయుక్తమైన అర్థ సంపాదన చేయుచు, ధర్మయుక్తమైన కోరికలు కలిగి చివర మోక్షేచ్ఛ కలిగి యుండు భావనను ప్రోది చేసి యున్నారు మన పెద్దలు. ఇట్టి మహోన్నత ఆశయములపై ఏర్పడియుండుట చేతనే భారతీయ జీవన విధానము ఇటీవలి కాలములో ఎన్ని ఒడుదుడుకులకు గురియైనప్పటికి చెక్కు చెదరక నిలిచియున్నది.

"ఈ సంస్కృతి నాధారము చేసుకొనే మన దేశములోని విద్య, కళలు, ఆచార వ్యవహారములు అభివృద్ధి చెందాయి. మన నాగరికత, మన సంస్కృతి యొక్క బాహిరమైన అంగీ. మన కట్టు, బొట్టు. ఆచార వ్యవహారములు మన సంస్కృతి యొక్క బహిః చిహ్నములు. మీరు క్రైస్తవ మతాన్ని స్వీకరించారు. కాని సాంస్కృతికంగా భారతీయ జీవన విధానం నుండి మాత్రం విడివడలేదు కదా మనదేశంలో ఉన్నన్ని మతాలు, ఆచార వ్యవహారాలు మరే దేశంలోను లేవు. అయినప్పటికినీ, ఇక్కడి ప్రజలు ఒకే జీవ స్రవంతిలో భాగస్థులై యుండుటకు ముఖ్య కారణం మన విస్తృతమైన జీవన విధానం. అదే ఈ భూమి యొక్క గొప్పదనం." నిర్మల నేను చెప్పిన విషయాలు నోట్సు కింద వ్రాసుకుంది "నిర్మల గారూ! ఇప్పుడు ఈ నోట్సు ఆధారంగా ఆ వ్యాసాన్ని చదవండి, మీకు అర్థ మవుతుంది" అన్నాను.

నిర్మల తను వ్రాసిన నోట్సు ఒకసారి చదివి దిద్దించుకుంది.

"థాంక్సండి. చాలా క్లియర్‌గా ఉంది. వ్యాసంలోని ఒక్కొక్క పేరా జస్ట్ ఒక్కొక్క వాక్యంలో

చెప్పారు. మీకు చాలా శ్రమ కలిగించాను'' అంది నిర్మల.

''దీనిలో శ్రమ ఏముంది ఆ వ్యాసం మీకెంత అవసరమో నాకూ అంతే. మీమూలంగా ఇంకొక సారి పునశ్చరణ చేశాను ఇంక యూనివర్సిటీ పరీక్షల వరకు మళ్ళీ చదవక్కరలేదు'' అన్నాను నవ్వుతూ.

వచ్చిన పని అయింది కదా అని లేచి నిలబడ్డాను. ''మీ బంగళా చాలా బాగుందండి. బాగా అలంకరించారు'' అన్నాను

''రండి మా బంగళా చూపిస్తాను'' అంది నిర్మల. ప్రక్కగదిలోని మెట్లు మీంచి మేడ మీదకు తీసుకుని వెళ్ళింది. మేడ మీద రెండు బెడ్ రూమ్స్ ఉన్నాయి. ''ఇది నా గదండి'' అని నిర్మల తన గది లోనికి తీసుకుని వెళ్ళింది. చాలా నీట్‌గా ఉంది. ఒక మూల చిన్న బల్లమీద శిలువ మీది జీసస్ విగ్రహం ఉంది ఆ విగ్రహం దగ్గరకు వెళ్ళాను. నిర్మల తన బాగ్ తెరచి ఒక ఫోటో ఫ్రేం తీసింది.

''ఇది చూడండి శర్మగారు'' అని ఆ ఫోటో ఫ్రేం నా చేతులలో పెట్టింది. ఆ ఫ్రేంలో నేను నిర్మలకు ఇచ్చిన గేయం అమర్చబడింది. ఆగేయం చుట్టూ ఇండియన్ ఇంక్‌లో బోర్డరు గీసి ఉంది. ఆ బోర్డరు చుట్టూ అందంగా లతలు, పువ్వులు చిత్రించి ఉన్నాయి. నేను ''నిర్మలకు— శర్మ'' అని వ్రాసిన చోట రెండు గులాబీ పువ్వులను చిత్రించింది.

''మీ సహృదయతకు నాధన్యవాదాలు నా గేయాన్ని అందమైన లతలమధ్య బంధించారు.'' అని ఆ ఫోటో ఆమెకు తిరిగి ఇచ్చాను.


''ఆగేయం ఇచ్చిన దగ్గర నుండి నాతో నేను పాడుకుంటున్నానండి. మీరు జ్ఞాపక మొస్తే గేయం. గేయం చదువు తుంటే మీరు గుర్తుకు వస్తున్నారు'' నిర్మల ఫోటో ఫ్రేం గుండెలకు హత్తుకొంటూ.

''గేయం ఒక్కసారి పాడి వినిపించగలరా?'' అని అడిగాను.

''ఇక్కడ కాదు. పిన్ని ఉంది. పై డాబా మీదకు వెళదాం రండి'' అని ఆ ఫోటో ఫ్రేం తన మంచం మీద తలగడ క్రింద పెట్టింది.

మేడమీది చెక్క మెట్ల మీదగా పై డాబా మీదకు వెళ్ళాం. ఆ పై డాబా మీద నుంచి దూరంగా సముద్ర తీరం, ఇంకా దూరంగా కార్గోషిప్స్ కనిపించాయి. తూర్పు ఆకాశం మేఘావృతమై ఉంది. వర్ష మొచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. పశ్చిమాన సూర్యుడు ఎర్రరంగు పులుము తున్నాడు. గ్రీష్మ ఋతు ప్రభావం ఇంకా ఉంది పిల్ల తెమ్మెరలు ప్రసరిస్తున్నా, ఉక్కపోలేదు.

నిర్మల గొంతు సవరించుకొని గేయాన్ని పాడింది. ఆమె ఎంత అందంగా ఉందో అంత శ్రావ్యంగాను ఉంది ఆమె కంఠం. నేను వ్రాసిన గేయం ఇతరులు పాడుతూ ఉండగా వినడం అదే మొదటిసారి. ఆగేయ రచనకు ఎవరు ఆలంబనో, ఆవ్యక్తి తన దిగా ఆగేయాన్ని పాడి వినిపించింది. అదే అన్నాను ఆమెతో—



జంటి

చిత్రం—ఎస్. ఎస్. కుమార్ (హైదరాబాదు)

''నిర్మలగారూ! ఇవ్వాళ ఒక కొత్త అనుభూతిని కలుగ జేశారు. నా రచనలు ఇతరులను కూడాస్పందింప చేస్తాయి అన్న విషయాన్ని గ్రహించాను. ఈ గేయం ఎవరి కోసం పుట్టిందో వారి వద్దకు వచ్చి చేరింది. ఏరచయితకైనా ఇది మహదానందాన్ని కలుగ జేసే సంఘటన. ఇది నా అదృష్టం'' అన్నాను.

నిర్మల తలవంచుకొని ''శర్మగారూ! నేను మా ఇంట్లో ఇంత వరకూ ఒంటరిగా పెరిగాను. మీతో పరిచయం కావడం నాకు ఎంతో ఆనందంగా ఉందండి'' అన్నది.

తూర్పున ఇంద్ర ధనస్సు విచ్చుకుంది.దూరంగా మేఘాలు ఘర్జిస్తున్నాయి. వర్షమొచ్చేలా ఉంది

''మీరు సెలవిస్తే వర్షం రాకుండా హాస్టలుకు వెళతాను'' అన్నాను నిర్మలతో.

''వర్షం వచ్చేలా ఉంది. గొడుగు ఇస్తాను ఉండండి'' అన్నది నిర్మల.

,'అక్కరలేదండి రిక్షాలో వెళతాను.'' అని చెప్పి మేడదిగాను.

నిర్మల సవతి తల్లి హాలులో లేదు. ''పిన్నీ! శర్మగారు వెళతారట.'' అని కేకేసింది నిర్మల

మిసెస్ పాల్ రెండు కప్పులలో టీ తీసుకుని వచ్చి నాకు, నిర్మలకు ఇచ్చింది. మేం నుంచునే టీ త్రాగాం.

వారి వద్ద సెలవు తీసుకుని హాస్టలుకు తిరిగి వచ్చాను.

మరునాడు కాలేజీలో నిర్మల ఎంతో కంగారుగా వచ్చి నన్ను కలుసుకుంది.

''శర్మగారూ! మా పిన్ని నన్ను పట్టేసింది'' అంది నిర్మల.

''మీరేం అంటున్నారో నాకు అర్థం కావడం లేదు'' అన్నాను.

''పిన్ని తలగడ కింద గేయం ఉన్న ఫోటో ఫ్రేం పెట్టాంకదా—అది పిన్ని చూసింది. పిన్ని నిలేసి అడిగింది, డాడీతో చెబుతానంది. నాకు వణుకు, జడా వచ్చాయి. మీరంటే ఇష్టమని చెప్పి పిన్నిని బతిమాలుకున్నాను'' వేడుకోలు చూస్తూ నిర్మల అంది.

''ఇంకోసారి చెప్పండి'' అన్నాను నవ్వుతో.

''నాకు భయమేసి చస్తూంటే మీరు వేళాకోళమేమిటి.'' నా కళ్ళల్లోకి భయంతో చూసింది.

''నిర్మల గారూ! ఈ మాత్రం దానికి భయపడవలసిన దేముంది. ధైర్యంలేని వాళ్ళు తమకుగా తాము ప్రేమించకూడదు. తల్లి దండ్రులు తెచ్చిన సంబంధం చూసుకుని బుద్ధిగా సంసారం చెయ్యాలి, మీరు పిరికివారు కాదనుకుంటా'' అన్నాను నవ్వుతూ.

నిర్మల తలఎత్తి నాకేసి చూసింది. మేష్టారు క్లాసులోకి వెళుతున్నారు, కాలేజీ పిల్లలు కొందరు మా వైపు చూస్తున్నారు. ''సాయంకాలం టెన్నిస్‌కోర్టులో కలుసుకుందామంటే రాత్రి కురిసిన వర్షానికి కోర్టులు పాడయ్యాయి.''

''ఏం భయపడకండి మధ్యాహ్నం లంచ్ అవర్‌లో లైబ్రరీలో కలుసుకుందాం.'' అని చెప్పి క్లాసులోకి వెళ్ళిపోయాను. నిర్మల తనతోటి గరల్ స్టూడెంట్స్‌ని కలుసుకుంది.

క్లాసులో రాజాతో చెప్పాను. ''ఇటువంటి కేసులలో ఇలాగే వస్తాయి. నిర్మల ఎప్పుడంటే ఇష్టమని చెప్పినా మీకు ఆదిలోనే హంసపాదు ఎదురైంది. జాగ్రత్త, గొడవలు రాకుండా చూసుకో'' అన్నాడు రాజా.

''చూద్దాం. అదీ మంచికే జరిగింది. ముసుగులో గుద్దులాట అక్కర లేకుండా ముందే తేలిపోతుంది'' అన్నాను ఆ ఉదయం పాఠాలు సరిగ్గా వినలేక పోయాను లంచ్‌అవర్ ఎప్పుడు అవుతుందా అని చూస్తూ కూర్చున్నాను. థర్డ్ అవర్ బెల్ కొట్టగానే రాజును కాఫీ త్రాగడానికి వెళ్ళమని చెప్పి నేను లైబ్రరీకి వచ్చాను. నిర్మల లైబ్రరీలో కూర్చుని ఉంది. నన్ను చూస్తూనే లేచి నా వద్దకు వచ్చింది.

(సశేషం)